క్లుప్తంగా

ఆలయ సంప్రోక్షణ



ఆలయ ఆవరణలో సంప్రోక్షణ నిర్వహిస్తున్న అర్చకులు, అధికారులు

వేములవాడ: రాజన్న ఆలయ ఆవరణలో నాన్ వెజ్ ఆహారం పంపిణీ చేయడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆలయాన్ని అర్చకుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు చేసి, సంప్రోక్షణ నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామి వారి ఓపెన్‌స్లాబ్, లడ్డూ ప్రసాదాల కౌంటర్, ఈవో కార్యాలయం, మహాద్వారంతోపాటు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

నియామకం

కోనరావుపేట: జాతీయ బీసీ యూత్ విభాగం మండల సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బావుసాయిపేట గ్రామానికి చెందిన వంగాల సురేంద్ర బాబును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడు ఎక్కల్‌దేవి జలేందర్ తదితరులు ఉన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో చోరీకి యత్నం



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

చందుర్తి: మండలంలోని బండపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి యతత్నించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయ ఆవరణలో ఉన్న హుండీని దొంగలు పగులగొట్టేందుకు యత్నించారు. హుండీ తెరుచుకోకపోవడంతో విసిగెత్తి అక్కడినుంచి వెళ్లిపోయారు. దీనిపై చందుర్తి ఎస్సై అంజయ్యతో పాటు ప్రొబెషనరీ ఎస్సై అనిల్‌కుమార్ గురువారం విచారణ చేపట్టారు. ఆలయ అర్చకులు కొదంగుల్లా శ్రీకాంతాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. ఘటన స్థలంలో లభ్యమైన ఇనుపరాళ్లనుపోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న సీఎం పీఆర్వో బొల్లం శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో మాజీ ఉప సర్పంచ్ లింగాల అంజాగౌడ్ భార్య వరలక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం సీఎం పీఆర్వో బొల్లం శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎల్సాని ప్రవీణ్‌కుమార్, సామాజిక కార్యకర్త బొల్లం దిలీప్, సంజీవ్ ఉన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



సిరిసిల్లకల్చరల్: పద్మశాలీ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి నిర్వాహకులు సౌజన్యంతో గురువారం గణేశ్‌నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. కార్మికులు సుమారు 2వందల మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ, పోపా ప్రతినిధులు పున్నం చందర్, అంకారపు జ్ఞానోభ, కౌన్సిలర్ వేముల రవి, హరి ప్రసాద్, రత్నాకర్, ఈశ్వర్, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్నాకర్, శ్రీకాంత్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభం



మాట్లాడుతున్న సంఘం సభ్యులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులోని మున్నూరుకాపు సత్రం ఎదురుగా ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయం శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభంకానుందని, పెద్ద ఎత్తున హాజరుకావాలని సంఘం సభ్యులు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవాధ్యక్షుడు కొండ దేవయ్య, పోలాస నరేందర్, సత్తయ్య, వెంకటేశ్, అజయ్, దండు వినోద్, సందీప్ తదితరులు ఉన్నారు.

భగవాన్ శరణం.. భగవతి శరణం



సిరిసిల్లలో అయ్యప్ప ఉత్సవమూర్తులతో శోభాయాత్ర

సిరిసిల్లకల్చరల్/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్: 'స్వామియే శరణమయ్యప్ప..' శరణుఘోషతో జిల్లాలోని ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ మార్మోగాయి. సిరిసిల్లలో మహాపడిపూజ మహోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. ముస్తాబాద్‌లోని శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ మండలపూజ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సింగిల్‌విండో చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి గృహంలో పందలరాజు పూజ మహోత్సవం చేశారు. అనంతరం ఆభరణాల శోభాయాత్ర ఆలయం వరకు సాగింది. ఆలయ కమిటీ చైర్మన్ చీటి జితేందర్‌రావు పాల్గొన్నారు.

అల్మాస్‌పూర్‌లో అంగరంగ వైభవంగా..

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లో అయ్యప్ప ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగించారు. మాలధారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళలు మంగళహారతులతో మొక్కులు చెల్లించుకున్నారు. నంది నరేశ్ సహకారంతో మండల మహాపడిపూజను గురుస్వాములు రాజు, శ్రీను చేతులమీదుగా నిర్వహించారు. బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రవచనాలు వినిపించారు. గురుస్వాములు ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ముస్తాబాద్‌లో శోభాయాత్ర



అల్మాస్‌పూర్‌లో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు



ఎల్లారెడ్డిపేట: పల్లకిలో స్వామివారి ఊరేగింపు



ముస్తాబాద్‌లో స్వామివారి ఊరేగింపు

ఆలయ పవిత్రతను కాపాడాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేములవాడ: దక్షిణకాశీగా పేరొందిన వేములవాడ రాజన్న ఆలయ పవిత్రతను కాపాడాలని బీజేపీ నాయకులు కోరారు. గురువారం స్వామివారి మహాద్వారం వద్ద విలేకరులతో మాట్లాడారు. కొద్ది రోజులుగా రాజన్న ఆలయంలో జరుగుతున్న అనైతిక కార్యక్రమాలతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఐఏఎస్ స్థాయి అధికారిని ఈవోగా నియమించాలని డిమాండ్ చేశారు. కోడెల అక్రమంగా అమ్ముకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ఆవరణలో అన్యమత ప్రచారం, మాంసంతో ఆహార పొట్లాల పంపిణీ, భద్రతా లోపంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు రేగుల సంతోష్‌బాబు, వాసం మల్లేశం, రేగుల రాజ్‌కుమార్, నామాల శేఖర్, బిళ్ల కృష్ణ, నేరేళ్ల సాయి, మానిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్, మెయిలారం శ్రీనివాస్, చిలువేరి బాబు, నరేష్, ఖమ్మం పృథ్వీరాజ్, కొరెపు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యంతాగి వాహనాలు నడపొద్దు



వీర్నపల్లి : అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వీర్నపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపతే జైలుకెళ్లడం ఖాయమని ఎస్సై ఎల్లయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మీకోసం పోలీస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. తల్లిదండ్రులకు మైనర్లకు వాహనాలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. యువత మత్తు, పదార్థాలు, గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, మాజీ సర్పంచ్ పాటి దినాకర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



రుద్రంగి : అవగాహన కల్పిస్తున్న ఎస్సై అశోక్

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

రుద్రంగి: ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. మండలకేంద్రంలోని రామకిష్టాపూర్ కాలనీలో పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసునమోదు చేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



కిక్కిరిసిన వేములవాడ బస్టాండ్



వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ గురువారం ప్రయాణికులతో కిక్కిరిసింది. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా సరిపడా బస్సులు లేకపోవడంతో ఇబ్బంది పడ్డారు. ప్రయాణికుల రద్దీని గమనించిన ఆర్టీసీ అధికారులు అవసరమున్న రూట్లలో బస్సులు నడిపించినట్లు తెలిపారు.

గుంతలమయంగా రోడ్డు

వేములవాడరూరల్: వేములవాడ మండలం హన్మాజీపేట నుంచి బొల్లారం గ్రామానికి వెళ్లే రెండో రోడ్డు అధ్వానంగా మారింది. గ్రామస్తులు ఈరోడ్డు వెంట రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గుంతలమయ రోడ్డుపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేపట్టలని గ్రామస్తులు కోరుతున్నారు.



గుంతలమయంగా హన్మాజీపేట - బొల్లారం రోడ్డు

కర్రనే విద్యుత్ స్తంభం



కోనరావుపేట: మండలంలోని కనగర్తి గ్రామ శివారులో పొలాల వద్ద ఉన్న విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. కొన్ని నెలలుగా అలాగే ప్రమాదకరంగా ఉండడంతో స్థానిక రైతు విద్యుత్ తీగలను పైకి లేపి కర్రను ఏర్పాటు చేశాడు. ఈ విషయమై సెస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ సలహాదారును కలిసిన చక్రధర్‌రెడ్డి



ముస్తాబాద్: ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో కలిసినట్లు కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కోకన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించామన్నారు. అలాగే జన్మదినం సందర్భంగా నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

వివాహ వేడుకకు హాజరు

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేట, నిమ్మపల్లిలో గురువారం జరిగిన పలు వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి వస్త్రాలను కానుకగా అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, నాయకులు చేపూరి గంగాధర్, సదానందం, మానుక సత్యం, అజీమ్ తదితరులున్నారు.

మహిళా రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి : ఆగయ్య



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగుండారంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన మహిళా రైతు సిద్దాల రేణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కోరారు. కరెంట్ షాక్‌తో మరణించిన రేణ మృతదేహాన్ని గురువారం పరిశీలించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, అందే సుభాష్ తదితరులు ఉన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	06	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	04	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	09	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	14	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	19	448
పార్వతీపురం స్పెషల్	24	672
పార్వతీపురం సాధారణ	21	336

\- వేములవాడ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిర, ముస్తాబాద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామాల మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణం లేకపోవడంతో రెండు మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో మానేరువాగుపై ఉన్న తాత్కాలిక వంతెన తరచూ కూలిపోవడంతో వాహనదారులు వాగు దాటేందుకు ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత వంతెన నిర్మించాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
కిరణ్, ఆర్అండ్‌బీ ఏఈఈ, ఎల్లారెడ్డిపేట: సెల్ నంబర్: 944 081 8864

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



సిరిసిల్ల కల్చరల్ : మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లకల్చరల్: బీఆర్‌ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ నేతలు భూబకాసురులుగా మారి పేదల స్థలాలతో పాటు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో భూ అక్రమాలకు పాల్పడిన నేతల బండారం బయట పెడుతున్నారన్నారు. భూభారతి చట్టం ప్రవేశపెట్టి రాష్ట్రంలోని భూ యజమానులకు హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చొప్పదండి ప్రకాశ్, గడ్డం నర్సయ్య, కత్తెర దేవదాస్, బీమారం శ్రీనివాస్, నేరెళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

తంగళ్లపల్లి: ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చీర్లవంచలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట, మానేరు స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని కేకే ప్రారంభించారు. చీర్లవంచ హెల్త్ సబ్ సెంటర్‌ను వేములవాడకు తరలించారని, దీంతో గ్రామస్తులు వైద్యం కోసం సిరిసిల్లకు వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి ఇక్కట్లను తొలగించేందుకు మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు డా.సిహెచ్.సంతోష్ కుమార్, కార్యదర్శి డా.జి.అభినయ్, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏఎంసీ డైరెక్టర్లు అరెపల్లి బాలు, పొన్నాల పరుశురాం, నాయకులు బైరినేని రాము, శ్రీకాంత్ గౌడ్, మునిగెల రాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గంభీరావుపేట: మండలంలోని శ్రీగాధ గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. శ్రీగాధలో రూ. 12లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణం, రూ. 5లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ మిగులు పనులు, రూ. 3లక్షలతో కల్వర్టు నిర్మాణం, బోరుబావులు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలు



వేములవాడ అర్బన్ : ర్యాలీ తీస్తున్న నాయకులు



తంగళ్లపల్లి : జెండా ఆవిష్కరించిన నేతలు

వేములవాడఅర్బన్: సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కడారి రాములు మాట్లాడుతూ .. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణు, రవీందర్, దేవరాజు, నర్సయ్య, మల్లేశం, వజ్రవ్వ, క్రాంతి, రామయ్య తదితరులు ఉన్నారు.

సిరిసిల్లకల్చరల్: సీపీఐ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేశారు. పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో సైతం సీనియర్ నాయకుడు తన్నీరు రామస్వామి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడారు. కార్యక్రమంలో రామస్వామి, మేరుగు మల్లేశం, నామ రాధ, లక్ష్మీ, స్వరూప, సరస్వతి, అనురాధ, గంగమణి, లత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: సీపీఐ పార్టీ శతాబ్ది వేడుకలను మండలంలోని రాళ్లపేటలో నిర్వహించారు. సీపీఐ నాయకుడు సోమ ఎల్లన్న అధ్యక్షతన ఎర్ర జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, తంగళ్లపల్లి కార్యదర్శి సోమ నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరేందర్, బాలరాజు, శంకర్, ఆనంద్, కొమురయ్య, రాజు, కమలాకర్, భాస్కర్, చంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లో 8మందికి మంజూరైన రూ.1.53లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. నిరుపేదలు అత్యవ సర సమయంలో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందితే సీఎం సహాయనిధి ఎంతో దోహదప డుతుందన్నారు. ఇక్కడ నాయకులు వంగ శివరాంరెడ్డి, కిషన్, తదితరులున్నారు.